జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 4 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 8

## అవినీతి వ్యతిరేక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి):** ఈ నెల 9న అంతర్జాతీయ అవినీతి వ్యతిరేకది నోత్సవ సందర్భంగా శనివారం నుంచి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా అవినీతి వ్యతిరేక వారోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఎసిబి డిఎస్పి వై రమేష్ మంగళ వారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కలెక్టర్ ఛాంబర్లో కలిసి అవినీతి వ్యతిరేక వారోత్స వాల పోస్టర్ ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవి ష్కరింప చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎన్ శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి కార్యక్రమాలకి శ్రీకారం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**3.5 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు**

**జూలూరుపాడు, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి)** మూడు కోట్ల 60 లక్షల రూపాయల విలువగల సిసి రోడ్లను బీటీ రోడ్డును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ఇందిరామరాజ్యం పనిచేస్తుందని ఒక్కొపక్క సంక్షేమం మరో పక్క అభివృద్ధి పథంలో నడిపిస్తుందని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇందిరామరాజ్యంలో సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు వరి ధాన్యం ఇంత పండలేదని. తెలంగాణ రాష్ట్రం అయిన తర్వాత వరి ధాన్యాన్ని రైతులు అధికంగా పండిస్తున్నారని పండించిన పంటకు రైతుల నుంచి నేరుగా సహకార సంఘాల ద్వారా ఎక్కువ రేటుకు కొనుగోలు చేస్తూ బోనస్ 500 రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుడుతున్నారని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు నిర్మిస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడిఏ పి.ఓ.రాహుల్. లేళ వెంకట్రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లచ్చు నాయక్. కొదుమూరి కోటేశ్వరరావు దుద్దుకూరు మధు లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పర్యటించిన డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం

– వరదల వల్ల సంభవించిన నష్టాలను, సహాయక చర్యలను డిజాస్టర్ బృందానికి తెలియచేసిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం మంగళవారం పర్య టించింది. ఈ సందర్భంగా డిజాస్టర్ బృందం పాల్వంచ మండలంతో పాటు మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు, మండలాల్లోని వరదముంపు ప్రాంతా లను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటిసారిగా జిల్లాకి వచ్చిన డిజాస్టర్ బృందం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలి సారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని ఐడిఓసి కార్యాలయంలో నిర్వ హించిన సమావేశంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ఈ సీజన్లో వర్షాలు, వరదల వల్ల జిల్లాలో సంభవించిన నష్టాలను, అధికారులు చేపట్టిన సహాయక చర్యలను బృందం సభ్యులకు పవర్పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరిం చారు. భారీవర్షాల నేపథ్యంలో 7 ముంపు ప్రభావిత ప్రాంతాల్లో పంటనష్టంతో పాటు దెబ్బతిన్నరోడ్లు, విద్యుత్ వ్యవస్థ వంటివి ప్రాంతాలవారిగా వివరించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం

మిగతా 2 లో...

## వసతి గృహాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



**భద్రాచలం, డిసెంబర్ 3, (ప్రజాజ్యోతి):** భద్రాచలం లోని పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహాన్ని జడ్జి తనిఖీ చేశారు. భోజనం మెనూ, మరుగుదొడ్లు విద్యుత్ సౌకర్యం ఫ్యాన్లు త్రాగునీరు సదరు హాస్టల్లో ఖచ్చి తంగా పాటించాలని న్యాయమూర్తి వార్డెన్ ను ఆదేశించారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం జడ్జి వి శివ నాయక్ ప్రత్యేక బాలల పాఠశాలను సందర్శించి

మిగతా 2 లో...

**ఎమ్మెల్యేగా ఏడాది ప్రయాణం సంతృప్తినిచ్చింది**

**అశ్వరావుపేట నియోజకవర్గంలో 38 కోట్లతో అభివృద్ధి పనులు**

**ఐ టి డి ఏ నిధులు 31 కోట్లతో త్వరలో బీటీ రోడ్ల నిర్మాణం**

**ఎమ్మెల్యే జారె**

## తక్కువ టైంలో ఎక్కువ నిధులు తెచ్చా...



2 లో...

## హాస్టల్ ను సందర్శించిన మంత్రి పొంగులేటి



**జూలూరుపాడు, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి ):**

మండల పరిధిలోని పడమటి నరసాపురంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పిల్లలకు భోజనం పెడుతున్న తీరును మంత్రి పొంగులేటి, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వడ్డించటానికి సిద్ధంగా ఉన్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. అధికారులతో మాట్లాడి భోజనం తయారీ విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అయితే స్థానికంగా ఉండాలని కొందరి అధికారులను మందలించారు. వారంలో ఒక సారి హాస్టళ్లను సందర్శించాలని ఆదేశించారు.

## జిల్లాలో పర్యటించిన డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం



(మొదటి పేజీ తరువాయి... )

చేపట్టిన సహాయక చర్యలను బృందానికి తెలియచేసారు. గోదావరి వరదల వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు ప్రజలను తరలించిన విధానాలను వివరించారు. సహాయక చర్యలు చేపట్టేందుకు వినియోగించిన భారీ డ్రోన్లు, పుట్టీలు, పడవలు, ఇతర పరికరాల గురించి తెలిపారు. భారీ వరదల కారణంగా వరద ఉధృతి తగ్గిన తర్వాత నిర్వహించిన పారిశుధ్య పనులు, పోలీసులు, వైద్యశాఖ తోడ్పాటు, రాష్ట్ర ప్రభుత్వం అందించిన మార్గదర్శకాలను అదనపు కలెక్టర్ బృందానికి వివరించారు. జిల్లాలో పర్యటించిన డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారుల బృందంలో ప్రవీణ్, శ్రీనివాసచారి, ఐశ్వర్య, రవి పాల్, అధికలాం, సాయిబాబా, ప్రదీప్కుమార్, వరుణ్, మోతీలాల్, శ్రీనివాసులు ఉన్నారు.

## వసతి గృహాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



(మొదటి పేజీ తరువాయి... )

వారితో కలిసి కేక్ కట్ చేసారు .అనంతరం పిల్లలకు తినుబండారాలు ,ఫ్రూట్ జ్యూసులు అందించారు . అంగవైకల్యాన్ని హేళన చేస్తూ ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షిస్తామని అన్నారు .వికాసం స్కూలు పిల్లలకి మూడు కుట్టు మిషన్లను బహుకరిస్తామని అన్నారు .నేర్చుకున్న వారి జీవన ఉపాధి కి భవిష్యత్తులో ఉపయోగపడుతుందని అన్నారు . ప్రిన్సిపల్ అరుణ కుమారి జడ్జిగారికి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సతీష్ శారద రమణ సంధ్య తిరుమలరావు లు పాల్గొన్నారు.

# తక్కువ టైంలో ఎక్కువ నిధులు తెచ్చా: ఎమ్మెల్యే జారే





**చంద్రుగొండ, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి ):**

శాసనసభ్యుడిగా సంవత్సర ప్రయాణం తనకు సంతృప్తినిచ్చిందని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ తెలిపారు. మంగళవారం చంద్రుగొండ మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం తోపాటు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో శాసనసభ్యులు ఎమ్మెల్యే పాల్గొని చంద్రుగొండ మండలాన్ని చుట్టి వచ్చారు. చంద్రుగొండ పంచాయతీ కార్యాలయంలో 32 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసి ఆయన మాట్లాడారు. అశ్వరావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు తాను రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసిన ప్రతి పనిని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేశారని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో ఐటీడీఏ ద్వారా 31 కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా బీటీ రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. నియోజకవర్గంలో 100 అంగన్వాడీ కేంద్రాలను కేరళ తరహాలో తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలిపారు. అశ్వరావుపేట నియోజకవర్గంలో దళితవాడ లలో 96% పాటు సిసి రోడ్లు నిర్మాణం చేశామని, నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 6 కోట్ల 74 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను, ఒకకూటి 58 లక్షల 45 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ,అత్యవసర పరిస్థితుల్లో మంజూరు చేసే ఎల్వోసీలు 80 లక్షల 75 వేల రూపాయలు సంక్షేమ నిధుల నుంచి మంజూరు చేసిన ఘనత అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఏడాది ప్రయాణంలో తనకు సంతృప్తినిచ్చిందన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఆ దిశగా పనులు ప్రారంభించామని తెలిపారు. అశ్వరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా 17678 మంది రైతులకు రుణమాఫీ సుమారు 3000 కోట్ల రూపాయలు చేయడం జరిగిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి గ్రామములో రెండు మూడు ఎల్ఈడి స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శాసనసభ్యునిగా తక్కువ సమయంలో ఎక్కువ నిధులు తీసుకువచ్చి మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేయటం దానికి అధికారులు నాయకులు ప్రజలు సహకరించారని వారందరికీ ఈ సందర్భంగా అభినందించారు. చంద్రుగొండ మండలంలో తన ఎన్నికల ప్రయాణం ఇక్కడి నుంచి ప్రచారం, పల్లెనిద్ర తో ప్రారంభించానని ఇక్కడ ప్రజలతో తనకు ప్రత్యేక అవినాభావ సంబంధం ఉందని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు ఒక కోటి 13 లక్షలు లక్షల రూపాయల కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, 25 లక్షల 91 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎల్ వోసి మండలానికి 17 లక్షల రూపాయలు పంపిణీ చేశామన్నారు. తొలుత మద్దుకూరు ,దామరచర్ల, అయ్యన్నపాలెం, చంద్రుగొండ, మంగయ్య బంజర, బెండలపాడు, పోకల గూడెం తదితర గ్రామాలలో పలు అభివృద్ధి పనులలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో తహసిల్దార్ సంధ్యారాణి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవిందరెడ్డి జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యానాయక్ , నల్లమోతు వెంకటరమణ, తుమ్మలపల్లి సురేష్, బిక్షమయ్య, బొర్రా సురేష్, ఉప్పతల ఏడుకొండలు, కేశ బోయిన నరసింహారావు, బుంగ శ్రీను, ఇస్లావత్ రుక్మిణి, బడుగు కృష్ణవేణి, చాపల మడుగు రాములు, ఆలకుంట రాందాస్, సయ్యద్ అన్వర్, మెకానిక్ చారి, వేముల కోటి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ

**ఇల్లందు, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రేసింగ్ ఆఫ్ తెలంగాణగా సంవత్సర కాలంలోనే నిలబెట్టినందున ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించేందుకు ప్రభుత్వం దిశా నిర్దేశం చేయడం జరిగింది. అందులో భాగంగా మంగళవారం ఇల్లందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీని ఎమ్మెల్యే కోరం కనకయ్య జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ కిట్లు, హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిదంగా ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వంటల ప్రదర్శనను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరకాలం కావస్తున్నందున రాష్ట్రమంతట పండుగలాగా నిర్వహించేందుకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేస్తున్నామని స్పష్టం చేశారు. అతి త్వరలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు కసరత్తులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా మన పట్టణాన్ని మనమందరం పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులకు అతి త్వరలో ఏరియల్స్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మేనేజర్ అంకు షావలి, డిఈ మురళి, విజయోత్సవాల ఇంచార్జ్ సౌజన్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూర్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మున్సిపల్ కౌన్సిలర్లు వారా రవి, కటకం పద్మావతి, కొక్కు నాగేశ్వరరావు, సయ్యద్ ఆజామ్, గిన్నారపు రజిత, అంకెపాక నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాస్, బోళ్ల సూర్యం, గోచికొండ శ్రీదేవి, స్వరూప, ఏఓ శ్రీనివాస్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, అధికారులు, ప్రభుత్వాసుపత్రి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.




## మానవ హక్కుల సంఘాలు మావోయిస్టులకేనా...?



**కొత్తగూడెం మునిసిపాలిటీ / డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి ):**

మానవ హక్కుల సంఘాలు కేవలం మావోయిస్టుల హక్కుల కోసమే పని చేస్తాయా...? సాధారణ, దళిత , గిరిజనుల కోసం ఈ సంఘాలు ప్రశ్నించవా అని దళిత సంఘం నేతలు పలువురు ప్రశ్నించారు. అమాయక ప్రజలపై పోలీస్ ఇన్ ఫార్మర్ ల నెపంతో మావోయిస్టులు జరుపుతున్న హత్యలపై నిరసనగా సోమవారం భద్రాద్రి జిల్లా కేంద్రంలో దళిత సంఘాలు మావనహారం చేస్తూ ధర్నాను చేపట్టాయి. ఇందులో భాగంగా దళిత సంఘం నేతలు మాట్లాడుతూ ఇన్ ఫార్మర్ ల పేరుతో మావోలు అమాయక ప్రజలను బలి చేస్తున్నారని, ఇది దుర్మార్గపు చర్య అని తప్పు బట్టారు. దళితులైన ఉయిక రమేష్, అర్జున్, యేసులను ఇన్ ఫార్మర్ అంటూ హత్య చేయడం దుర్మార్గమని అన్నారు. అమాయక దళితులపై జరుగుతున్న ఈ వరుస హత్యకాండలకు వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నమన్నారు. పోలీసులు మావోయిస్టులపై దాడులు చేసినప్పుడు మానవ హక్కుల సంఘాలు ఎలా అయితే విచారణ జరిపి చర్యలు తీసుకుంటారో..ఇన్ఫార్మర్ల చాటున మావోయిస్టులు జరుపుతున్న దాడులపై కూడా అదేవిధంగా స్పందించాలని డిమాండ్ చేశారు. అసలు మానవ హక్కు సంఘాలకు చిత్త శుద్ధి ఉంటే ఇప్పటి వరకు మావోలు చేసిన హత్యలపై సమగ్ర విచారణకు జరపాలని అన్నారు. అసలు మావోయిస్టుల సిద్ధాంతాల వల్ల ఏ విద్యా సంస్థలు, గ్రామాలు అభివృద్ధి చెందలేదని తెలిపారు. తుపాకి, బుల్లెట్ లా పోరాటంతో పేద, సామాన్య ప్రజల బ్రతుకులు ఏమి మారలేదని అన్నారు. ఇక నుండైన ఇలాంటి దారుణాలు తిరిగి పునరావృతి కాకుండా ప్రభుత్వం , మానవ హక్కుల సంఘాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్ సి మోర్చా అధ్యక్షులు గుంపుల మహేష్, భజరంగ్ దళ్ అధ్యక్షుడు చింతేశ్వర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంతా చారి వర్ధంతి వేడుకలు

**ఇల్లందు, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి:**



తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతా చారి వర్ధంతి వేడుకలను మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జగదాంబ సెంటర్ తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాంతాచారి అమరత్వం గొప్పదని, ఆయన ప్రాణ త్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని గుర్తు చేశారు. ఉవ్వెత్తిన ఉద్యమ కెరటం శ్రీకాంతా చారి అని కొనియాడారు. నవంబర్ 29, 2009లో తెలంగాణ రాష్ట్ర స్థాపికుడు కెసిఆర్ రాష్ట్ర సాధన కోసం సమర శంఖం పూజించగా వారి అడుగుజాడలలో తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఆనాటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ధమనకాండ సృష్టించి కెసిఆర్ అక్రమంగా అరెస్టు చేయగా ఉద్యమం నీరు కారుపోకూడదనే లక్ష్యంతో కెసిఆర్ అరెస్టును తట్టుకోలేక తెలంగాణ కోసం ఒక్కసారి కాదు 100 సార్లు అయినా మరణిస్తానని మొక్కవోని లక్ష్యంతో అగ్నికి ఆహుతై చివరకు ప్రాణాలు విడిచే సమయంలో కూడా కన్నతల్లిని కానీ కుటుంబాన్ని కానీ అడగకుండా జై తెలంగాణ నినాదాలు చేస్తూ ప్రాణాలు అర్పించిన గొప్ప అమరుడు శ్రీకాంత్ చారి అని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో తన బలిదానంతో కోట్లాది తెలంగాణ గుండెలను కదిరించిన తన అమరత్వంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన శ్రీకాంతాచారి ఈ తెలంగాణ గడ్డ ఎప్పటికీ మరువబోదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని సైతం త్యాగం చేసిన కాసోజు శ్రీకాంతా చారి త్యాగాన్ని స్మరించుకుంటూ నివాళులర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. రంగనాథ్, ఎర్రబెల్లి కృష్ణయ్య, అజ్మీరా బావు సింగ్ నాయక్, పరుచూరి వెంకటేశ్వర్లు, అబ్దుల్ నబీ, అబ్దుల్ జబ్బార్, డేరంగుల పోషం, ఘాజి, వసంతరావు, సాతాల హరికృష్ణ, రాచపల్లి శ్రీను, కాసాని హరి ప్రసాద్ యాదవ్, కడగంచి వీరస్వామి, చాంద్ పాషా, సన రాజేష్, బజరు సత్య నారాయణ, లలిత్ కుమార్ పాసి, మహమూద్, మునిగంటి శివ, భూక్యా సురేష్, పాలడుగు రాజశేఖర్, దుప్పటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గెజిటెడ్ ఉద్యోగం సాధించిన యువతీ

### సన్మానించిన గ్రామస్తులు

**పాల్వంచ (రూరల్), డిసెంబర్ 03, (ప్రజా జ్యోతి):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, ఉల్వనూరు గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బర్ల లక్ష్మణరావు–సరోజ దంపతుల కుమార్తె బర్ల వసుంధర తెలంగాణ ప్రభుత్వం టీజీపీఎస్సీ ద్వారా నిర్వహించిన ఎఈఈ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఉద్యోగం పొందింది, ప్రస్తుతం భద్రాచలంలో జూనియర్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తోంది. ఈ విషయం గుర్తించిన గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు బర్ల వసుంధరను సోమవారం అభినందించి ఘనంగా సన్మానించారు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ, చిన్నప్పటినుండి క్రమశిక్షణతో చదువుకొని కష్టపడి ఉద్యోగం సాధించడం గ్రామానికి గర్వకారణమని చెప్పారు, అలాగే యువకులు కష్టపడి చదువుకుంటే సాధించలేని ఏమీ లేదని చెప్పారు, పేదరికంలో కూడా కష్టపడి చదివించిన తల్లిదండ్రులను అభినందించారు, ఈ కార్యక్రమంలో, రవి, రమేష్, వెంకట్రావు రోజా సుమలత తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి



**చంద్రుగొండ, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):**

అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి ఎస్కె ఉమర్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుంజా కృష్ణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సిసిఐ, ఎఫ్సీఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సన్నధాన్యాలకు ప్రభుత్వం ఇస్తానన్న బోనస్ వెంటనే చెల్లించాలని అర్హులైన ప్రతి ఒక్క రైతుకి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ కార్యదర్శి వరికూటి వెంకటరావు, కుంజ కృష్ణ, ఆదినారాయణ, రాజేష్, రమేష్, భీముడు, బాలు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన మహిళా నేతలు



**ఇల్లందు, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం క్యాంపు కార్యాలయంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ సౌజన్య, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఏడాది కాలంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనను కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తప్పనిసరిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు





**ఇల్లందు, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెకె కాలనీ వద్ద గల బ్లాక్ డైమోండ్ స్టేడియంలో దివ్యాంగులకు క్రీడా పోటీలను ఏరియా జియం వీసం కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ దివ్యాంగులను ప్రతి ఒక్కరు ఆదరించాలని వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తూ ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. అవయవాలు లేకపోయిన ఆలోచనలో ఎవరికి తీసిపోమని నిరూపించారని, ఈ సంవత్సరం 'అంగవైకల్యాన్ని అధిగమించి అందరితో సాగిపో' అనే నినాదంతో సాగిపోవాలన్నారు. సింగరేణి కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం దివ్యాంగులకు పోటీలను నిర్వహించి వారిలో మానసిక ధైర్యాన్ని నింపడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జియం బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, సింగరేణి పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్పిఆర్డి ప్రెసిడెంట్ ప్రవీణ్, సెక్రటరీ సిహెచ్ రాజేందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సీసీఐ కేంద్రం ఏర్పాటు చేయాలి: తెదాపా మండల అధ్యక్షుడు వారాది



**చంద్రుగొండ, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):**

చంద్రుగొండ మండలం అయిన పాలెం లో పది ఎకరాల స్థలములో ఉన్న మార్కెట్ యార్డులో సీసీఐ ఎఫ్సీఐ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అశ్వరావుపేట శాసనసభ్యులు ఆదినారాయణకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వారాది సత్యనారాయణ వినతి పత్రాన్ని అందజేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనటానికి వచ్చిన అశ్వరావుపేట శాసనసభ్యులు మార్కెట్ యార్డ్ ను సందర్శించి దీన్ని ఆధునికరణ చేసి రైతులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ సందర్భంగా దాదాపు మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ మార్కెట్ యార్డ్ లో ఉన్న జామాయిల్ మొక్కలను తొలగించాలని రైతులు పంటను ఆరబెట్టుకోవడానికి ఉపయోగించుకునే విధంగా తోడ్పాటు అందించాలన్నారు. మండల కేంద్రంలో పాత హాస్పిటల్ ఏరియాలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని తెలిపారు. వివిధ పనుల కోసం మండల కేంద్రానికి వచ్చే వారి కోసం పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అయిన పాలెం లోని పలు చోట్ల సిసి రోడ్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి చాపలమడుగు వెంకటేశ్వర్లు, హమాలి యూనియన్ అధ్యక్షులు విప్పర్ల వెంకటేశ్వర్లు, సున్నం శోభన్ ,బెల్లంకొండ పరమేశ్వరరావు, కిలారు ప్రసాద్, విజయలక్ష్మి, నారపోగు రాములు ,సిహెచ్ శ్రీనివాస్, కిరణ్, పోటు వేణు, తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### –రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ(రూరల్), డిసెంబర్ 3, (ప్రజాజ్యోతి):**

కొత్వాల ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీకి పాలాభిషేకం,కేక్ కటింగ్,రైతుల అభివృద్ధి కోసం,వారి సంక్షేమం కోసం తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,రైతులు పండించిన సన్న ధాన్యానికి రూ. 500/– బోనస్,ఒకే దఫా 2లక్షలరూ"లు రుణమాఫీ రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు,మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని సంగెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో కలిసి కేక్ కట్ చేసారు,ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు,ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభ్యుత్వం రైతు ప్రభుత్వం అన్నారు. రైతుల సంక్షేమం కోసం 2 లక్షల రుణమాఫీ,ధాన్యంపై రూ 500/–బోనస్,రైతు భరోసా,రైతు భీమా వంటి పథకాలు చేపట్టి రైతు సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి చాటుతుందన్నారు,రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు,ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, కొండం పుల్లయ్య, గంగుల వెంకటేశ్వరరెడ్డి, గంధం నరసింహారావు,పర్వా సురేందర్ రెడ్డి, పాకాలపాటి రోశయ్య చౌదరి, రావులపల్లి కొండయ్య, అప్పోజు సత్యనారాయణ, రాంబాబు, జూరె బాబు, వీరయ్య, ఎలీనా తదితరులు పాల్గొన్నారు.

## యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి )**

భద్రాచలం పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి కార్యాలయం నందు ప్రపంచ వికలాంగుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక ఉద్యమ నాయకులు, సేవాసమితి గౌరవ సలహాదారులు డాక్టర్ భాను ప్రసాద్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు బుసిపాక జయమ్మ, సేవాసమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, అప్పన్నదాసుబాబు, శ్రీనివాస్ వాల్మీకి లు మాట్లాడుతూ... ప్రపంచంలో ఉన్న వికలాంగుల ఐక్యత హక్కుల కోసం ప్రపంచ వికలాంగుల దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు. వికలాంగుల హక్కుల సాధన కోసం, రాజ్యాంగ పలాల కోసం, పెన్షన్ ల సాధన కోసం పోరాటం చేయాలని అన్నారు. వికలాంగులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని, వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు నేరుగా అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి వికలాంగులకు రావలసిన సంక్షేమ పథకాలు, పెన్షన్ లు నేరుగా వికలాంగులకు అందిస్తే వాళ్ళ కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని అన్నారు. ప్రతి ఒక్క వికలాంగుడు ఆత్మగౌరవంతో జీవించాలని, వారి హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సామాజిక ప్రజా ఉద్యమ నాయకులు అలవాల రాజా పెరియార్ పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి మారం ఈశ్వర్ రెడ్డి, ఆళ్ల సత్యనారాయణ, అర్జున్, జాన్ కుమార్, మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఉపాధ్యక్షురాలు కుమారి, కార్యదర్శి నాగమణి, ఎంఎస్పి ఎమ్మార్పీస్ సీనియర్ నాయకులు కొప్పుల తిరుపతి మాదిగ పీహెచ్ పీస్ నాయకులు లక్ష్మణ్, ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ బూర్గంపాడు మండల సీనియర్ నాయకులు నడిపింటి నరసింహారావు మాదిగ మండల అధ్యక్షులు తెల్లూరి సాంబశివరావు మాదిగ, జ్యోతి వికలాంగులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం నూతన కమిటీ ఎన్నిక



**భద్రాచలం టౌన్ డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి )**

టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన మండల మహాసభ లో నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. అధ్యక్షులుగా కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సోడే విజయకుమార్, సహాధ్యక్షులుగా ఎం రమేష్ చంద్, టి సునీత కోశాధికారిగా ఎస్ ఆశాలత, మండల కార్యదర్శిగా కొనకంచి శ్రీనివాస్, కె పుష్పలత, బి పూర్ణ, పి ఎస్ వి ప్రసాద్, ఆర్ భాష్య, కే సైదులు , మహిళా కార్యదర్శిగా టీ పూజిత, క్రీడా కన్వీనర్ సుజాత, అకాడమిక్ కన్వీనర్ గా కే యం కరుణ కుమార్, సాంస్కృతిక కన్వీనర్ గా పి భారతి తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

# యువత రాజకీయాల్లోకి రావాలి





### సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్

### యువతి యువకులకు రాజకీయ శిక్షణ తరగతులు

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 3(ప్రజాజ్యోతి )**

రాజకీయాలను విశ్లేషిస్తూ యువత రాజకీయాలలోకి రావాలి అని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక చంద్రబాబునంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కీ బాలరాజు అధ్యక్షతన జరిగిన యువజన రాజకీయ శిక్షణ శిబిరంలో ఏజే రమేష్ పాల్గొని ప్రస్తుత రాజకీయాలు యువత పాత్ర అనే అంశంపై రాజకీయ తరగతిని బోధించారు. యువతపై మతం మత్తు జల్లి బిజెపి, ఆర్ఎస్ఎస్ తమ పబ్బం కడుపుకుంటున్నాయని ఆరోపించారు. ఈ దేశం కోసం తమ ప్రాణాలని తునప్రాయంగా విడిచిన భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ సుభాష్ చంద్రబోస్ వంటి మహానయుల చరిత్రలను నేటితరం యువతకు తెలియకుండా బిజెపి విషప్రచారం చేస్తుందని అన్నారు. యువత రాజకీయాలను క్షుణ్ణంగా పరిశీలించి మంచి రాజకీయాల వైపు పయనించాలని కోరారు. ప్రజా సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం ఉద్యమాల నిర్మించడమే సిపిఎం పార్టీకి తెలిసిన రాజకీయాలని అటువంటి రాజకీయాల వైపు యువత కలిసి రావాలని తద్వారా దేశ సమగ్రతను కాపాడటంలో భాగస్వాములు కావచ్చని ఏజే రమేష్ స్పష్టం చేశారు. ఎన్నికల అప్పుడు యువతను ప్రలోభ పెట్టి రాజకీయ కూలీలుగా బూర్జవ పార్టీలు ఉపయోగించుకుంటున్న తీరుని యువత అర్థం చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు యువకులకు మంచి రాజకీయాలు నేర్పి నిజమైన దేశభక్తులుగా తయారు చేసేందుకు సిపిఐఎం దేశవ్యాప్తంగా యువకులకు రాజకీయ శిక్షణను నిర్వహిస్తుందని అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో యువజన రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.

### దేశ భవిష్యత్తు నేటి యువత చేతుల్లోనే ఉంది.

### బొంతు రాంబాబు డివైఎఫ్ఐ మాజీ అఖిలభారత నాయకులు

ఈ దేశ రాజకీయాలను ప్రభావితం చేసే శక్తి యువత లోనే ఉంది అని అటువంటి యువత మంచి రాజకీయాల వైపు పయనించాలని డివైఎఫ్ఐ మాజీ అఖిలభారత నాయకులు బొంతు రాంబాబు కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై యువత ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. బిజెపి విధానాల తోనే నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలు గా మారుతున్నారని రాజకీయ పార్టీలు ఎన్నికల అప్పుడు యువతకి ప్రలోభ పెట్టి గెలిచి గద్దెనిక్కాక వారిని విస్మరిస్తున్నాయని అన్నారు. యువతని పోరాటాల వైపు ఈ దేశ సమగ్రతను కాపాడేందుకే డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ వంటి విద్యార్థి యువజన సంఘాలు పనిచేస్తున్నాయి అన్న విషయాన్ని యువత గుర్తించాలని కోరారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న మతోన్మాద కుచ్చులు యువత పడకుండా మార్క్సిస్టు పార్టీ నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసరి కాకుండా ప్రభుత్వ అధికారులు స్వచ్ఛంద సంస్థను కలుపుకొని సెమినార్లు నిర్వహించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతం నుండి కార్పొరేట్ కళాశాలల వరకు గంజాయి తరలి వెళ్తుందంటే పాలకుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని రాంబాబు విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు యువత భవిష్యత్తుపై చిత్తశుద్ధితో ఆలోచించాలని హితవు పలికారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులను సిపిఐఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రారంభించక పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి సభ్యులు ఎంబి నర్సారెడ్డి కారం పుల్లయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హరికృష్ణ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి

## కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని గిరిజన సామాజిక వర్గానికె కేటాయించాలి

**పాల్వంచ(రూరల్),డిసెంబర్03, (ప్రజా జ్యోతి ):**

సేవలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ బద్రు నాయక్ అధ్యక్షత పాల్వంచ ప్రెస్ క్లబ్ నందు ముఖ్య సమావేశం ఏర్పాటు చేయబడినది, ఈ సమావేశం నందు జిల్లా అధ్యక్షుడు భద్రూ నాయక్ మాట్లాడుతూ ఈసారి అయినా కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని పాల్వంచ గిరిజన లంబాడా సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లాలో దేవదాయ శాఖ ఇతర నామినేట్ పదవులను గిరిజన లంబాడి సామాజిక వర్గానికి నామినేట్ పదవులు అవకాశం కల్పించాలని సేవాలాల్ సేన తరుపున డిమాండ్ చేశారు, ఈ సమావేశం నందు సేవాలాల్ సేన రాష్ట్ర విద్యార్థి నాయకుడు ఆంబోతు నగేష్ నాయక్ జిల్లా నాయకులు,బానోత్ ప్రతాప్ నాయక్,నునావత్ రాజా,బానోత్ వీరేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు



# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి





## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

*భద్రాచలం, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి ):*

ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రీడలు కూడా మేధాశక్తిని పెంపొందించడం తోపాటు శరీరానికి మానసిక ఉల్లాసం కలిగి మంచి ఆరోగ్యంగా ఉండవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.మంగళవారం నాడు దుమ్ము గూడెం మండలంలోని గౌరారం గిరి జన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. గిరిజన బాలి కలు క్రీడా స్థలాన్ని ఆయన పరిశీలిం చారు. మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారము అందుతున్నది లేనిది విద్యా ర్థినీలను అడిగి తెలుసుకున్నారు. అనం తరం ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదు వుతున్న విద్యార్థినీ విద్యార్థులకు చదువు తోపాటు వారికి ఇష్టమైన క్రీడలలో పాల్గొని నైపుణ్యం సాధించడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ప్రతిరోజు చదువుతోపాటు ఉదయం సాయంత్రం తప్పనిసరిగా మీకు ఇష్టమైన క్రీడలలో పాల్గొనాలని, శక్తి మేర క్రీడలలో పాల్గొని మీరు అను కున్న లక్ష్యం సాధించాలని, గత మాసంలో ఉట్నూరులో రాష్ట్రస్థాయి క్రీడలలో ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించడం చాలా గర్వకారణం అని ఈ సందర్భంగా క్రీడాకారులను అభి నందిస్తున్నానని అన్నారు. స్పోర్ట్స్ కు సంబంధించిన క్రీడా మెటీరియల్ అన్ని పాఠశాలలకు అందిస్తానని గతంలో హెచ్ఎం లకు తెలియజేయడం జరిగిం దని, ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుతం 80 పాఠశాలలకు క్రీడా మెటీరియల్ అందించడం జరిగిందని, మిగతా పాఠ శాలలకు కూడా పంపిణీ చేస్తామని, విద్యార్థినిలు మాత్రం చదువుతోపాటు తప్పనిసరిగా క్రీడలలో పాల్గొనాలని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థిని లతో కలిసి క్రీడలలో పాల్గొని సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ నాగేశ్వరరావు, హెచ్ఎం మోతిర్, వార్డెన్ లక్ష్మీపతి మరియు పాఠశాల సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# ఏ ఎం సి కాలనీలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి )*

భద్రాచలం మండలం లో నూతన గ్రామ కమిటీ లకు మాదిగ మాదిగ ఉప కులాలు సహకరించగలరు అని మండల అధ్యక్షురాలు గుండె సుహాసిని మాదిగ అన్నారు .గ్రామ మహిళా నాయకులు కొక్కెరపాటి బూబమ్మా మాదిగ అధ్యక్షతన జరిగింది. ఆమె మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ పోరాటం మన మాదిగ జాతికే తల ఏతేల చేసింది దాన్ని గమనించగలరు మన గ్రామలకి వచ్చే నాయకులకు ప్రతి మాదిగ బిడ్డ తోడు ఉండాలి ఈ పోరాటం మన గురించి మన చదువుకున్న మన పిల్లల గురించి దాన్ని గ్రహించి ఎమ్మార్పీఎస్ ఉద్యమం లో భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీ ఎస్ గ్రామ గౌరవ అధ్యక్షులు కొక్కెరపాటి వెంకటేశ్వర్లు మాదిగ. భద్రాచలం మండల సీనియర్ నాయకులు బొక్క రాంబాబు మాదిగ ములకలపల్లి రామ కృష్ణ మాదిగ . గుర్రం సాయిబు మాదిగ. గ్రామ మహిళా నాయకులు తోకల నాగమణి మాదిగ, దార మంగమ్మ మాదిగ, మడిపల్లి రమాదేవి మాదిగ, తది తరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు దుప్పట్ల పంపిణీ



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 3(ప్రజాజ్యోతి )*

చిన్నపిల్లల ఆశ్రమాలకు ప్రతి ఒక్కరు విధిగా సహాయ సహకారాలు అందిం చాలని లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు చిట్టినీడు రామలింగేశ్వర రావు కోరారు. మంగళవారం పట్టణంలోని కారుణ్య చైల్డ్ కేర్ సెంటర్ లో లెన్స్ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సంద ర్భంగా రామలింగేశ్వర మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశా లలో క్రీడా పరికరాలను అందించమని అదేవిధంగా కారుణ్య చైల్డ్ కేర్ సెంటర్లో శీతాకాలం నేపథ్యంలో చిన్నారులు చలితో ఇబ్బంది పడుతున్న విష యాన్ని దృష్టిలో పెట్టుకొని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ కారుణ్య చైల్డ్ కేర్ వంటి బాలల ఆశ్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని భవిష్య త్తులో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ ఆశ్రమానికి కావాల్సిన సహాయ సహకార అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఉమాశంకర్ నాయుడు లైన్స్ క్లబ్ సభ్యులు నరసింహ చారి తో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# వసుధ సేవలు అభినందనీయం

## ఏరియా వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఎం రామకృష్ణ

*భద్రాచలం టౌన్, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి )*



భద్రాచలం ఏజెన్సీలో వివిధ ఆరోగ్య సమస్యలతో వైద్య చికిత్స పొందుతున్న రోగులకు వసుధ ఫౌండేషన్ అంది స్తున్న సేవలు అభినందనీయమని భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ ముదిగొండ రామ కృష్ణ అన్నారు. భద్రాచలంలో మంగళవారం ముగ్గురు డయాలసిస్ రోగులకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూతతో రూ. పదివేల చొప్పున చెక్కులను డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనూష లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో అత్యధి కంగా నిరుపేద వర్గాలే నివసిస్తున్నాయని వారికి ఆపద సమ యంలో మేమున్నామంటూ వసుధ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయం అని అన్నారు. విపత్కర సమయంతో పాటు విద్యా వైద్య రంగాల్లో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు మర్చిపోలేమన్నారు. డాక్టర్ అనూష మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు తన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయని, వసుధ ఫౌండేషన్ చూపిన బాటలో తాను నడుస్తానని పేర్కొన్నారు. డయాలసిస్ తో బాధపడుతున్న ముగ్గురు రోగులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ను ఆర్థిక సహాయం అందించాలని కోరారు .ఇందుకు సానుకూలంగా స్పందించిన వెంకటరామరాజు డయాలసిస్ రోగులకు ఆర్థిక సాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు కు కు సూచించారు. ఈ క్రమంలో అశ్వాపురం మండలం మల్లెల మడుగు చెందిన దాసరి బాబు, దుమ్ముగూడెంకు చెందిన మిడియం వెంకటేశ్వర్లు, పాల్వంచ దంతల బోరు కిచెందిన పాయం రాములమ్మకు రూ. పదివేల చొప్పున వసుధ ఫౌండేషన్ అందించిన ఆర్థిక సహాయాన్ని చెక్ రూపంలో వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు, సభ్యులు పీవీ సత్యనారాయణ, ఎస్ కే ఏ షరీఫ్ పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా...

*దమ్మపేట, డిసెంబర్ 3(ప్రజాజ్యోతి )*


అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగే శ్వరరావు మంగళవారం అయ్యప్ప మాల ధారుల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు మెచ్చా కు ఘన స్వాగతం పలికి తీర్థ, ప్రసాదాల అందజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వామీ యార్లగడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్ జిన్నా, రూపా రాంబాబు, అయ్యప్ప మాలధారులు బజ్జూరి లక్ష్మణ్, మిడతా శ్రీను తధితరులు పాల్గొన్నారు.



# అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అందలం...

## ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తాం...మండల బిజేపీ

*దమ్మపేట, డిసెంబర్ 3(ప్రజాజ్యోతి )*



ఆరుగ్యారెంటీలు, 420హామీలతో ప్రజ లను మోసం చేసి అధికారం చేజిక్కించు కోని తెలంగాణ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మండల బిజేపీ నాయకులు మండిపడ్డారు.మంగళ వారం మండల కేంద్రంలో బిజేపీ సమా వేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వ తీరును, ప్రజా వ్యతిరేక విధానాలను ఆ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదికాలం గడుస్తున్నా ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఆధిపత్యం కోసం వెంపర్లాడుతున్నారని ఈసందర్భంగా బిజేపీ నాయకులు విమర్శించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇకనైనా తమ తీరును మార్చుకోని ఎన్నికల హామీలను తక్షణమే అమలుపరచాలని, లేదంటే బిజేపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు.అనంతరం స్థానిక తహసిల్దార్ ను కలసి తమ డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉడతనేని విశ్వేశ్వరరావు, గూడ ముత్యాలరావు, పూసి ప్రసాద్, పల్లపు వెంకటేశ్వరరావు, వాసం పోలయ్య, పసుమర్తి పుల్లారావు, పసుపులేటి నాగరాజు తధితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్ట్ కు దరఖాస్తు ఆహ్వానం

**టేకులపల్లి, డిసెంబర్03,ప్రజా జ్యోతి:**

కేజీబీవీ జూనియర్ కాలేజీ టేకులపల్లి నందు బొటానీ లెక్చరర్ పోస్టును ఈ విద్యా సంవత్సరం చివరి పని దినం వరకు అతిధి అధ్యాపక విధానం ద్వారా భర్తీ చేయనున్నట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బి. సంతు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గలవారు డిసెంబర్ 5 సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. వీరిని మెరిట్ లిస్టు, మెమో ద్వారా సెలెక్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## దివ్యాంగులకు లంచ్ బాక్సుల పంపిణీ




**మణుగూరు, డిసెంబర్ 03, (ప్రజాజ్యోతి):**

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో భవిత పాఠశాలలో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి తహశీల్దార్ రాఘవరెడ్డి చేతులమీదుగా లంచ్ బాక్స్ లు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, దివ్యాంగుల కోసం ఆటల పోటీలు నిర్వహించి అందరికీ లంచ్ బాక్స్ అందజేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ స్వర్ణజ్యోతి, ఎంపీఓ పల్నాటి వెంకటేశ్వరరావు, వాసవీ క్లబ్ ప్రతినిధులు కేసా రాజేంద్ర ప్రసాద్, బొగ్గవరపు అంజలి, బండారు నర్సింహారావు, కడవెండి విశ్వనాథగుప్తా, చిట్టూరి శేషుబాబు, వసుంధర, మురహరి పాఠశాల ఉపాధ్యాయులు నాగశ్రీ తదితరులు ఉన్నారు.

## డేటా ఎంట్రీ లో వెనకబడి ఉన్నాము అధికారుల తీరుపట్ల అసహనం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

### రెండు రోజుల్లో డేటా ఏంటి పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 3( ప్రజా జ్యోతి ):**

రెండు రోజుల్లో సమగ్ర ఏంటండీ కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులను ఆదేశించారు, మంగళవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, సీఎం కప్, ఇందిరమ్మ ఇండ్లు, లబ్ధిదారుల ఎంపిక పలు విషయాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ లో రాష్ట్రస్థాయిలో వెనకబడి ఉన్నామని అసహనం వ్యక్తం చేశారు, రానున్న రెండు రోజుల్లో డేటా ఎంట్రీ ప్రక్రియ 100% పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు, దానికిగాను డే అండ్ నైట్ షిఫ్ట్ లలో డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టాలని అందరు ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, నిరంతరంగా పర్యవేక్షిస్తూ పూర్తిచేయాలని ఆదేశించారు, ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం చేపట్టాలని అధికారులను ఆదేశించడంతోపాటు అర్హులైన నిరుపేదల నుండి దరఖాస్తులను సేకరించాలన్నారు, ప్రతి దరఖాస్తుకు దరఖాస్తుదారుల యొక్క ఫోటో, ప్రస్తుతం నివాసముంటున్న గృహం ఫోటో జతపరచాలన్నారు, డిసెంబర్ 4 వరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులు దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు, డిసెంబర్ 5న తాసిల్దార్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారుల జాబితాల నోటీస్ బోర్డులో ప్రదర్శించాలన్నారు, డిసెంబర్ 6న లబ్ధిదారుల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు వస్తే విచారణ చేపట్టి నివేదికలో సమర్పించాలన్నారు, డిసెంబర్ 7న లబ్దిదారుల తుది జాబితాను తాసిల్దారులు సిద్ధం చేయాలని ఆదేశించారు, అదేవిధంగా రాష్ట్ర క్రీడ శాఖ 36 క్రీడలలో సీఎం కప్ నిర్వహించడానికి షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు, దీనిలో భాగంగా గ్రామ మండల స్థాయిలో క్రీడాకారులకు ఈ సీఎం కప్ పోటీల నిర్వహణపై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాలని ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు, ప్రభుత్వం సీఎం కప్ క్రీడలలో పాల్గొనేందుకు గాను క్రీడాకారులు ఆన్లైన్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించిందని కలెక్టర్ తెలిపారు ఈ ఇటలీ కాన్ఫరెన్స్లో జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్ లో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## గిరిజన జీవన విధానంపై శాస్త్రవేత్తల బృందం అధ్యయనం





### ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యటన, పలు అంశాలు పరిశీలన

**భద్రాచలం, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధిక శాతం ఉన్న ఆదివాసి గిరిజనుల జీవన విధానం, వారి ఆచార సంప్రదాయాల పరిశీలనకై మహారాష్ట్ర శాస్త్రవేత్తల బృందం భద్రాచలం ఏజెన్సీకి చేరుకుంది. కొండకోనల్లో నివసిస్తూ, అటవీ ప్రాంతంలో దొరికే అటవీ ఫలాలు, సహజ వనరులతో సేంద్రీయ వ్యవసాయం చేసుకుంటూ జీవనంసాగించడంతోపాటు ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు పాటిస్తూ వివిధ రకాలైన బలవర్ధకమైన ఆదివాసి వంటకాలు, పాత తరం కళాకృతులను తయారుచేసి జీవనోపాధి పొందుతున్న ఆదివాసి గిరిజనుల జీవనస్థితిగతులను తెలుసుకోవడానికి ఈ బృందం పర్యటన సాగిస్తోంది. తొలుత ఐటీసీ బిపిఎల్ లో సాగు చేస్తున్న వెదురు ప్లాంటేషన్ పరిశీలించారు. అనంతరం భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియంను ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీకాంత్ గుంగా, రాహుల్ కుమార్, టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ సిద్ధి పెడ్నేకర్, అమృత బెల్స్ సందర్శించారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు గురించి ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామిని అడిగి తెలుసుకున్నారు. తదుపరి దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన చిన్ననల్లబెల్లి గ్రామపంచాయతీ లోని ట్రైలర్ పేట సందర్శించి ఆ గ్రామంలోని ఆదివాసి గిరిజనుల యొక్క జీవనస్థితిగతుల గురించి గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన రైతు మహిళలను వెదురు చెట్ల పెంపకానికి సంబంధించిన ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారికి అవగాహన కల్పించి వారి పంట పొలాల చుట్టూ గట్ల పైన వెదురు మొక్కలు నాటి ఎకరానికి సంవత్సర ఆదాయం లక్ష రూపాయలు వచ్చేలా చేసుకోవచ్చని అంతర్ పంటలుగా కూడా వెదురు మొక్కలు వేసుకొని తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు పొందవచ్చని, త్వరలో గిరిజన రైతు మహిళలను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తామని బృందం సభ్యులు గిరిజన మహిళలకు తెలిపారు. అనంతరం బృందంలోని సీనియర్ సభ్యుడు డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు కొత్తగూడెం జిల్లా సందర్శన ప్రాంత అభివృద్ధి మరియు జీవనోపాదుల పరంగా విలువైన అనుభూతి కలిగిందని, ఈ జిల్లా వ్యవసాయం మరియు తోట లపంటల సాగు కోసం అపారమైన అవకాశాలు కలిగి ఉందని, జిల్లా ప్రజలు వివిధ జీవనోపాదులలో నిమగ్నమై ఉండడం చాలా సంతోషమని, ఈ ప్రాంత ప్రజల జీవన విధానం చాలా వైవిధ్యంగా ఉందని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో వ్యవసాయ వాతావరణం మరియు జీవవైవిద్య పరిస్థితిలను అర్థం చేసుకున్నామని, వెదురు పంటలను స్థానిక ప్రజలకు ఉపాధి మార్గంగా పరిచయం చేయడానికి పలు గ్రామాలు సందర్శించామని, ఈ పరిశీలన ద్వారా గిరిజన ప్రజల నుండి అనేక కీలక విషయాలు మా దృష్టికి వచ్చాయని, స్థానిక ప్రజలు వెదురు ప్రాజెక్టు పట్ల ఆసక్తి చూపిస్తున్నారని, వెదురు సాగుతో విజయవంతం సాధించడానికి అవసరమైన సహాయాన్ని సమర్థవంతంగా అందించడం కీలక ఉద్దేశమని, ఈ జిల్లా సందర్శనలో భాగంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఆతిథ్యం అభినందనీయమని, సందర్శన సమయంలో సిబ్బంది మరియు స్థానిక కమ్యూనిటీ సభ్యులు అందించిన ఆత్మీయ స్వాగతం ఆనందం కలిగించిందని, వారి సహకారంతో జిల్లా అభివృద్ధి పనుల్లో ముందుకు సాగడానికి ప్రోత్సాహం కలిగిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం హెచ్ఆర్సి నాగేశ్వరరావు, ఆర్ఐ వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం ఏపీఎం హేమంత్ ని, డిపిఎం రంగారావు, సీసీ నరసింహారావు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ సుఖ వ్యాధులు రక్తదానం పై ఆశా కార్యకర్తలకు శిక్షణ



**టేకులపల్లి, డిసెంబర్ 03, ప్రజాజ్యోతి:**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ లో వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ సుఖ వ్యాధులు రక్తదానం యొక్క ఆవశ్యకతపై ఆశా కార్యకర్తలకు వైద్య సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఇవ్వబడింది ఎయిడ్స్ వ్యాధి బయటపడి 40 సంవత్సరాలు దాటినా ప్రపంచాన్ని ఇంకా వణికిస్తూనే ఇప్పటికీ చాప కింద నీరులా వ్యాపిస్తూ ఎటువంటి మందులకు లొంగని ఎయిడ్స్ మహమ్మారి పట్ల ప్రజలని నిరంతరం చైతన్యపరచాలని అన్నిరకాల సమావేశాలలో ముఖ్యంగా యువతరానికి యుక్త వయసు బాలబాలికల్లో ఈ వ్యాధి పట్ల నిత్యం అవగాహన కల్పిస్తూనే ఉండాలని పాఠశాల కాలేజీ స్థాయిలో పిల్లలకు ఈ వ్యాధి పట్ల వ్యాసరచన పోటీలు నిర్వహించి అవగాహన పెంచాలని వైద్య సిబ్బందిని కోరారు అరక్షిత లైంగిక చర్యల్లో పాల్గొనడం వల్ల కలుషితమైన సూదులు సిరంజీలు బ్లేడులు వాడడం వల్ల కలుషితమైన రక్త మార్పిడిల వల్ల ఒకరి నుండి ఒకరికి ఈ వ్యాధి సోకే అవకాశం ఉందని వేశ్యావృత్తి చేసే వారికి స్వలింగ సంపర్కులకు మాదక ద్రవ్యాలు అలవాటు పడిన వారిలో సుఖ వ్యాధులు కలిగిన వారిలో ఈ వ్యాధి ఇంకా ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని శరీరంలో హెచ్ఐవి వైరస్ ప్రవేశించిందని అనుమానం వస్తే 72 గంటల్లోపు హెచ్ఐవి నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని ఒకవేళ నిర్ధారణ జరిగితే అది దేహం మీద పట్టు బిగించక ముందే చికిత్స తీసుకుంటే కోలుకునే అవకాశాలు మెండుగా ఉంటాయని వైద్యాధికారి తెలిపారు. రోగ నిరోధక శక్తిని పూర్తిగా నాశనం చేసే ఈ వ్యాధి లో తగ్గని జ్వరం తలనొప్పి లింపు నాళాల వాపు బరువు తగ్గిపోవడం తగ్గని డయేరియా నాడీ వ్యవస్థ దెబ్బ తినడం వంటి లక్షణాలు ఉంటాయని వ్యాధి సోకిన తర్వాత చింతించే బదులు ఈ వ్యాధి రాకుండా ఉండడానికి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడంతోపాటు కుటుంబంలో ప్రతి ఒక్కరూ చర్చించుకోవాలని అదేవిధంగా ప్రతి వ్యక్తీ బాధ్యతయుతమైన ప్రవర్తన కలిగి కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, గుజ్జా విజయ, కౌసల్య సింగ్, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, ధనసరి రాంబాబు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య నిత్య కల్యాణం



**భద్రాచలం, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం అంతరాలయంలో మూలవరులకు అర్చకులు అర్చన జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం స్వామి వారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.



# ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకి బాటలు వెయ్యాలి





**–సమగ్ర విద్యా విధానం పై ప్రభుత్వానికి నివేదిక ఇస్తాము**

**–జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి**

*మణుగూరు, డిసెంబర్ 03, (ప్రజాజ్యోతి):*

ఉపాధ్యాయులు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు లక్ష్యాలను సాధించే దిశగా బాటలు వెయ్యాలని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రిటైర్డ్ ఐఏఎస్ అన్నారు. మంగళవారం ఆయన మణుగూరు మండలం జడ్పీహెచ్ఎస్ కో–ఎడ్యుకేషన్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా ఆయన పాఠశాలలో విద్యార్థులకు చేపట్టిన వసతి సదుపాయాలు, మరుగుదొడ్లు, ల్యాబులు, వంటశాలలు అలాగే స్టోర్ రూములలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఈ నేపథ్యంలో తరగతి గదులను పరిశీలించి ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏ విధంగా బోధిస్తున్నారని తరగతి గదుల కిటికీల నుంచి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎనిమిదో తరగతి తెలుగు మీడియం తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. భవిష్యత్తులో మీరు ఏమవుతారని విద్యార్థులను అడుగగా కొంతమంది విద్యార్థులు కలెక్టర్, ఇంజనీర్ మరియు డాక్టర్ అవుతామని అన్నారు. మరి ఇంజనీర్ డాక్టర్ చదవాలంటే తెలుగు మీడియం ఎందుకు ఎంచుకున్నారు అని ఆయన విద్యార్థులను ప్రశ్నించారు. ఉన్నత చదువులు చదవాలంటే ఇంగ్లీష్ మీడియంలో అభ్యసించాలని అలాగే ఇంగ్లీష్‌లో పట్టు సాధించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమైన అవగాహన కల్పించి వారి లక్ష్య సాధనకు బాటలు వేయాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి పాఠశాలలో బైలింగ్ వెల్ విధానం, పాఠశాలల్లో సెమిస్టర్ పరీక్షా విధానం, విద్యార్థుల్లో చదవడం మరియు వ్రాయడంలో నైపుణ్యం సాధించుటకు తీసుకోవలసిన చర్యలపై అభిప్రాయాలు సేకరించారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో వివిధ పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ జరిగి విద్యార్థులు అనారోగ్యం పాలు అవడాన్ని తెలంగాణ విద్యా కమిషన్ సీరియస్‌గా తీసుకుందని, అదేవిధంగా రాష్ట్రంలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచడంలో భాగంగానే రాష్ట్రంలో విద్యార్థులకు సమగ్ర విద్యను అందించుటకు గాను నూతన విద్యా విధానం అమలు చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అందరి అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపారు. ఇది విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏదో ఒక నిర్ణయం తీసుకోకుండా ప్రపంచవ్యాప్తంగా, ప్రవేట్ పాఠశాలల్లో, కార్పొరేట్ విద్యా సంస్థలు అనుసరిస్తున్న విధానాన్ని పరిగణలోనికి తీసుకొని దీని ద్వారా రానున్న రోజుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం యొక్క లక్ష్యంమని అన్నారు. ఈ తనిఖీలలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి దాసరి అనసూయ, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా, మహిళా శిశు సంక్షేమ అధికారి లెనినా, కేబీవీపీ అధికారిని అన్నామలై మరియు ఎంఈఓ స్వర్ణ జ్యోతి, ప్రధానోపాధ్యాయురాలు జి.నాగశ్రీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు





**సభకు ముఖ్య అతిథిగా హాజరైన పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం**

**మండల అధ్యక్షుడు ఓరుగంటే బిక్షమయ్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ సభ**

*అశ్వాపురం, డిసెంబర్ 3, ప్రజా జ్యోతి*

అశ్వాపురం మండల పరిధిలో దోసపాటి రంగారావు ఫంక్షన్ హాల్లో ప్రజాపాలన విజయోత్సవసభ సంబరాలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవసంబరాలు ప్రజా పాలన విజయోత్సవాల నియోజకవర్గ కోఆర్డినేటర్ అమిత్ రెడ్డి హాజరైనారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున బాణసంచ కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, దేశానికి అన్నం పెట్టే రైతన్న సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో ప్రజా రంజక పాలన సాగిస్తుందన్నారుఅని ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసి చూపిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ 500కే గ్యాస్, రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ పథకాలను అమలు చేసి, ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ 2500 ఆర్థిక సాయం అమలకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి అన్నారు. ప్రజలు గమనించాల్సిన విషయం ఏమిటంటే గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, పేదల కోసం, ప్రజల కోసం పనిచేసే ప్రజా వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిన పాపం, గత పాలకులదని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్న మొక్కవోని దీక్షతో ధైర్యంతో సీఎం రేవంత్ రెడ్డి గారు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయటం దేశ చరిత్రలోనే సరికొత్త అధ్యయమన్నారు. ప్రభుత్వం చేసిన కుంభకోణాలు, దందాలకు పేదలపై భారం పడిందన్నారు. గత పదేండ్ల లో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలలో ఉచిత ఎరువులు, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ ఎందుకు అమలు చేయలేక పోయిందో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. ధరణి పేరుతో రాష్ట్రంలో ఉన్న భూములన్నీ బీఆర్ఎస్ నాయకులకు అన్యాక్రాంతమయ్యాయన్నారులగచర్ల ఘటనలో బీ ఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం చేయాలని చూసి, బొక్క బోర్లా పడ్డారన్నారు. ఈ రాష్ట్రంలో ఆర్థికపరమైన సమస్యలు ఎన్ని ఉన్నా సంక్షేమ పథకాల అమలకు వెనుకాడబోమని, బీ ఆర్ఎస్ నాయకులకు గ్రామాల్లో కొచ్చి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. వరి వేస్తే ఉరే అన్న సన్నాసులు ఎక్కడ.. సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో, క్వింటా కు 500 రూపాయల బోనస్ ఇస్తున్న ప్రభుత్వం ఎక్కడా? అని నిలదీయాలని సూచించారు. మరో ఏడాదిలో అద్భుతమైన అభివృద్ధితో దేశం గుర్తించేలా రాష్ట్రపాలన ఉండబోతుంది అని తెలియజేసి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి నెల్లిపాక సొసైటీ చైర్మన్ తుక్కని మధుసూదన్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ గాదె వెంకట రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ సర్పంచులు, మహిళ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**దివ్యాంగుల పిల్లలు సాధారణ పిల్లలతో పాటు సమానంగా రాణించాలి.**



*టేకులపల్లి, డిసెంబర్03, ప్రజాజ్యోతి:*

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ప్రాథమిక పాఠశాలలోదివ్యాంగుల వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్య అధికారి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి యొక్క లక్ష్యసాధనకు చదువు ఎంతగానో తోడ్పడుతుందని, సాధారణ పిల్లలతో పాటు ప్రత్యేక అవసరాలు గలిగిన పిల్లలు కూడా సమ్మిళిత విద్య ద్వారా చదువులో బాగా రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ముఖ్యంగా దివ్యాంగుల కొరకు ప్రభుత్వం అనేక రకాల ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తుందనిఅని అన్నారు. ఉచిత విద్య, వైద్యం, పెన్షన్, పనిముట్లు, ఉపకరణాలను ఉచితంగా అందజేస్తూ ఉందని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలను పొందాలని, సాధారణ పౌరులతో సమానంగా దివ్యాంగులు కూడా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మండల విద్యఅధికారి జగన్, కంప్లెక్ హెచ్ఎం మెరుగు శ్రీనివాస్, వెంకయ్య, జ్యోతి రాణి విద్యా శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగ పిల్లలకు సమ్మిళిత విద్యను అందజేస్తున్నామని, 67 మంది సాధారణ పిల్లలతో పాటుగా పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారని, వారికి అవసరమైన పనిముట్లు మరియు ఉపకరణాలను ఆలింకో సంస్థ ద్వారా అందజేసి, రెగ్యులర్ గా పాఠశాలకు వెళ్లేందుకు ట్రాన్స్పోర్ట్ ఎలవన్స్, ఎస్కార్ట్ అలవెన్స్, స్టైపెండ్ వంటి సదుపాయాలను కల్పిస్తున్నామని తెలియజేశారు. శారీరక వైకల్యంతో ఇబ్బంది పడే పిల్లలకు ప్రత్యేకంగా ఫిజియోథెరపీ సేవలను, మండలాలలో ఉచితంగా అందజేస్తున్నామని, తద్వారా చాలామంది పిల్లలలో శారీరక పురోగతి కనిపిస్తుందని అన్నారు. అదేవిదం అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని దివ్యాంగ పిల్లల కొరకు ఏర్పాటు చేసిన ఆటలు, క్విజ్ వంటి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మిళిత విద్య రిసోర్స్ పర్సన్లు నిరాజ మేడమ్, రవీందర్ ఉపాధ్యాయులు, నరేష్, తల్లిదండ్రులు దివ్యాంగ పిల్లలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన - ఎమ్మెల్యే కోరం



*టేకులపల్లి, డిసెంబర్ 03, ప్రజాజ్యోతి:*

మండలంలోని ప్రేగల్లపాడు పంచాయతీ పడమటి గుంపు లోని అంగన్వాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్శించారు. అంగన్వాడి కేంద్రం వద్ద హై లెవెల్ బ్రిడ్జి నిర్మించడం వలన అంగన్వాడి కేంద్రం ప్రాంగణం మొత్తం లోయగా మారి చిన్నపిల్లలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు అతి కష్టం మీద దిగుతున్నారనే విషయం తెలుసుకుని ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి రోడ్డు నుంచి అంగన్వాడి కేంద్రానికి సులువైన పద్ధతిలో దిగడానికి పంచాయతీ రాజ్ ఏ ఈ నవీన్ ను వెంటనే మెట్లను నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మీరాబాయి, శ్రావణి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య దేవా నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ లక్కినేని శ్యామ్ బాబు తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన జియంను కలిసిన సివిల్ కాంట్రాక్టర్లు



**ఇల్లందు, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నూతన జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన వీసం కృష్ణయ్యను మంగళవారం ఇల్లందు ఏరియా సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సివిల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు యండి. అబ్దుల్ జబ్బార్, కార్యదర్శి సంతోష్‌కుమార్ సింగ్, కాంట్రాక్టర్లు శీలం రమేష్, శ్రీనివాసరావు, ఎల్. నాగేశ్వరరావు, ఎన్. రామకృష్ణ, బత్తుల శ్రీనివాసరావు, గుంజ రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## టి ఎస్ ఆర్ టి సిలో వనభోజన కార్యక్రమం



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి)**

టి ఎస్ ఆర్ టి సి భద్రాచలం డిపో లో మంగళవారం జరిగిన వనభోజన కార్యక్రమం లో ఉద్యోగులంతా ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో సరదా సరదాగా గడిపారు. ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ తిరుపతి, సీఐ గౌతమీ, అల్లం నాగేశ్వరావు, యస్ ఎం వీర వెంకన్న వెల్ఫేర్ సభ్యులు యుగంధర్, కవిత మరియు మహిళా ఉద్యోగులు, అద్దె బస్సు డ్రైవర్లు వారి వారి జీవిత భాగస్వాములతో హాజరై సరదాగా గడిపారు.

## నాణ్యమైన గ్రావెల్ తో రోడ్డు నిర్మించాలి



**ములకలపల్లి, డిసెంబర్ 03, ప్రజాజ్యోతి:**

నాణ్యమైన గ్రావెల్ తో పాతూరు చింతలపాడు రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అన్నారం గ్రామస్తులు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. పాతూరు నుంచి చింతలపాడు మీదుగా ధర్మన్ననగర్ వరకు గ్రామస్తుల సౌకర్యార్థం ప్రభుత్వం లక్షలు వెచ్చించి నిర్మిస్తున్న గ్రావెల్ రోడ్డును గుత్తేదారులు చెరువు మట్టితో నాసిరకంగా నిర్మిస్తున్నారని, ఆరోపించారు. మంగళవారం గుత్తేదారులకు, విషయాన్ని తెలిపిన పట్టించుకోకుండా చేరువు మట్టితోనే నిర్మిస్తున్నారని అన్నారు. అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. నాసిరకం చెరువు మట్టితో రొడ్డుపోస్తున్న గుత్తేదారు, స్థానిక అధికారులపై చర్యలు తీసుకోని, నాణ్యమైన గ్రావెల్ తో రోడ్డు పోయించాలని అన్నారం గ్రామస్తులు పోడియం రాజారావు, కిసరి నాగేశ్వరరావు, వర్స శ్రీనివాసరావు, కిసరి తిరుపతిరావు, పర్శిక బాలరాజు, పర్శిక రమేష్, మెండి నాగరాజు, ప్రవీణ్, దేవేందర్, సురేష్‌లు ఉన్నతాధికారులను కోరారు.

# భద్రాచలం చేరుకున్న మలిదశ ఉద్యమకారుల పాదయాత్ర

**భద్రాచలం టౌన్ డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి)**




నవంబర్ 24 న సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు సామా అంజిరెడ్డి నాయకత్వంలో ప్రారంభమైన పాదయాత్ర మంగళవారం మధ్యాహ్నం భద్రాచలం బ్రిడ్జి సెంటర్ కు చేరుకుంది. బ్రిడ్జి సెంటర్ వద్ద మలిదశ ఉద్యమకారులకు తెలంగాణ జన సమితి నాయకులు దేవదానం, కరుణాకర్ రెడ్డి, రేపాక రామారావు గుప్తా తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్దకు చేరుకొన్న ఉద్యమ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నాయకులు దేవదానం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ మలిదశ ఉద్యమాల్లో తమ ప్రాణాలను సైతం అర్పించారన్నారు. ఉద్యమాల్లో పాల్గొన్న కొంత మంది సర్వస్వం కోల్పోయారని, మరికొంతమంది జైళ్ళు, కేసులు పాలై నానా బాపద్దారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు తెలంగాణ సాధించుకున్న తరువాత తమకు ఆదరణ లభిస్తుందని ఉద్యమకారులు భావించారని, కాగా గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోలేదని ఎన్నికల హామీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నో హామీలు ఇచ్చిందని పది నెలలు గడిచినా ఉద్యమకారుల హామీల గురించి పట్టించుకోవడం లేదని వాపోయారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకుని, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు (ఉద్యమ కారులను గుర్తించాలని, 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని, పింఛన్లు అందజేయాలని, ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్లతో కూడిన) వినతిపత్రం అందజేశారు. . అనంతరం భద్రాద్రి రామయ్యకు సీఎం రేవంత్ రెడ్డి తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావు ఉద్యమకారుల సమస్యలు న్యాయమైనవని, వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తప్పక పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ పాదయాత్రలో మలిదశ ఉద్యమకారులు మహమ్మద్ రహమాన్ అలీ కొత్తగట్టు యాదయ్య పాక సోమయ్య గంధసిరి వెంకన్న మూడోబోయిన గంగయ్య సామా శ్రీనివాసరెడ్డి బాణాల శ్రీనివాసరెడ్డి లతో మరో 25 మంది నాయకులు పాల్గొన్నారు.

## లేప్రసి సర్వే పెండింగ్ విధులను వెంటనే చెల్లించాలి

### సిఐటియు మండల కార్యదర్శి నిమ్మల మధు



**ములకలపల్లి, డిసెంబర్ 03, ప్రజాజ్యోతి:**

లేప్రసి సర్వే పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు దుబ్బ ధనలక్ష్మి, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగపేట ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించి వైద్యాధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో 2 సార్లు చేసిన లేప్రసి, పల్స్ పోలియో సర్వేల పెండింగ్ డబ్బులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ సర్వే డబ్బులు చెల్లించాకుండా మళ్ళీ లెప్రసీ సర్వే చేయాలని ఆశా వర్కర్ల పై అధికారులు ఒత్తిడి చెస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గత పెండింగ్ సర్వేల అమౌంట్ వచ్చేవరకు ఎటువంటి సర్వేలు నిర్వహించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల మండల కార్యదర్శి కీసరి జయ, మండల అధ్యక్షురాలు నల్లి సుజాత, కొర్రి పద్మ, కుంజా కుమారి, కురం నాగలక్ష్మి, అన్నవరపు శైలెజ, తాటి దుర్గ, మాలోతు మాణిక్యమ్మ, కొడిమ ఇందిరా, పద్మ, పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల బాలలు అన్ని రంగాలలో ముందుండాలి



**ములకలపల్లి, డిసెంబర్ 03, ప్రజాజ్యోతి:**

ప్రత్యేక అవసరాలు గల బాలలకోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోని వారు అన్ని రంగాలలో ముందుండాలని మండల విద్యాశాఖ అధికారి జి సత్యనారాయణ, తహశీల్దార్ జి పుల్లారావు లు అన్నారు. మండల విద్యావనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఎంఇఓ జి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు గల బాలలకు ఆటల పోటీలు నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ జి పుల్లారావు ఎంపిడిఓ రేవతి చేతుల బహుమతులను అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు గల బాలల కోసం ప్రత్యక అలవెన్స్, విద్యా, వైద్యం ఫిజియోతెరపి వంటి సదుపాయాలు కలిపిస్తుందన్నారు. మంచానికి పరిమితమైన బాలలకు సైతం హోం బేసుడ్ ఎడ్యుకేషన్ అందిస్తున్నామని తెలిపారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోని అన్ని రంగాల రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఐఈఆర్పీ కె రాజశ్రీ, సీఆర్పీ, స్థానిక సిబ్బంది పాల్గోన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

### ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి యూసఫ్

**ములకలపల్లి డిసెంబర్ 03,, ప్రజా జ్యోతి:**



ఈనెల 4, 5 తేదీలలో పాల్వంచ సిఆర్ భవన్ లో జరుగే ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల శికణా తరగతులను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మహమ్మద్ యూసఫ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో మండల బిల్డింగ్ వర్కర్స్ నాయకులు ముసుకురెడ్డితో కలిసి శిక్షణా తరగతుల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో భవన నిర్మాణంలో పనిచేస్తున్న కోట్లాదిమంది భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక పోరాటం నిర్వహించి పోరాటాల ఫలితంగా ఆనాటి కేంద్ర హోం మంత్రి కామ్రేడ్ ఇంద్రజిత్తు గుప్తా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చతురస్రన్ మిశ్రా ఆధ్వర్యంలో 1996లో కార్మికుల సంక్షేమ మండలి బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను దారి మళ్లించే అవకాశం ఉన్నందున బహుళ జాతి కార్పోరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే శ్రీ కూనంనేని. సాంబశివరావు, కామ్రేడ్ ఎండి యూసుఫ్, రాష్ట్ర ఏఐటియుసి అధ్యక్షుడు కామ్రేడ్ ఉజ్జయిని రత్నాకరరావు, కామ్రేడ్ మారగాని ప్రవీణ్ కుమార్, తదితర రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు.. శిక్షణ తరగతులకు మండలం నుండి భవననిర్మాణ కార్మిక నాయకులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, ఎండి నసీరుద్దీన్, మోటార్ రవి, రత్నారెడ్డి, కానుల ప్రతాప్, బర్ల భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.